# దాహార్తి తీర్చిన దేవేంద్ర గౌడ్ గ్రామానికి అండగా బీసీ నాయకుడు



**తీవ్ర నీటి సమస్యతో అల్లాడుతున్న మల్లిరెడ్డి గ్రామానికి స్వయంగా నీటి సరఫరా**

**నల్లచెరువు,మే08.అక్షర టైమ్స్:** వేసవి తీవ్రతతో నల్లచెరువు మండలం ఓరువాయి పంచాయతీ పరిధిలోని మల్లిరెడ్డి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమైంది. గ్రామ ప్రజలు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను గమనించిన బీసీ మండల అధ్యక్షులు కదిరిసాని దేవేంద్ర గౌడ్ మానవత్వంతో స్పందించి గ్రామానికి అండగా నిలిచారు. సొంత నిధులతో ట్రాక్టర్ ఏర్పాటు చేసి గ్రామంలోని పలు వీధులకు తాగునీటిని సరఫరా చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో దేవేంద్ర గౌడ్ చేసిన సేవ గ్రామ ప్రజలకు పెద్ద ఊరటనిచ్చింది. "ప్రజల కష్టమే నా కష్టం" అనే భావనతో వెంటనే స్పందించి నీటి సరఫరా చేయడం నిజమైన ప్రజాసేవ అని గ్రామ పెద్దలు కొనియాడారు. గ్రామస్తులు కూడా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు గ్రామంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా


# ప్రజా సమస్యలపై స్పందన వేగంగా ఉండాలి

- పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దు
- అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం
- 15 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల ఇన్సూరెన్స్ అందజేసిన ఎమ్మెల్యే సునీత



**అనంతపురం,మే08.అక్షర టైమ్స్:** ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో అధికారుల స్పందన వేగంగా ఉండాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. పలు సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలను పదేపదే తిప్పించుకోవద్దని ఆమె అన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై ఎమ్మెల్యే సునీతకు అర్జీలు ఇచ్చారు. వారి సమస్యలను ఓపికగా వింటూ కొన్నింటికి తక్షణమే పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్, గ్రామీణ త్రాగునీటి సరఫరా, పింఛన్లు వంటి సమస్యల మీద అర్జీలు ఇచ్చారు. ఇందులో రెవెన్యూ, పంచాయతీ రాజ్ కు సంబంధించిన సమస్యల గురించి ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా ప్రస్తావించారు. రెవెన్యూ సమస్యల విషయంలో అధికారులు వీలైనంత త్వరగా బాధితులకు న్యాయం చేసేలా చూడాలన్నారు. భూ సమస్యల విషయంలో గ్రామాల్లో ఉన్న పెద్దలు, నాయకులు చొరవ తీసుకొని సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. మరోవైపు గ్రామాల్లో నెలకొన్న సమస్యల మీద స్థానికంగా ఉన్న అధికారులు స్పందించకపోవడం, నాంచడం వల్లే ఇంత దూరం వచ్చి అర్జీలు ఇస్తున్నారన్నారు. ఇకపై ప్రజా సమస్యల విషయంలో అధికారుల నిర్లక్ష్యం ఉంటే.. చర్యలు తప్పవన్నారు.

**- 15 మందికి సీఎంఆర్ఎఫ్, కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల ఇన్సూరెన్స్ అందజేత**

రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాలకు చెందిన పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో మొత్తం 15 మంది లబ్ధిదారులకు రూ.6.24లక్షల రూపాయలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు టిడిపి మహిళా కార్యకర్త ఇటీవల మరణించగా ఆమె కుటుంబ సభ్యులకు పార్టీ నుంచి వచ్చిన రూ.5 లక్షల ఇన్సూరెన్స్ పత్రాన్ని ఎమ్మెల్యే సునీత అందజేశారు. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామానికి చెందిన సావిత్రమ్మ ప్రమాదవశాత్తు మరణించారు. ఆమె తెలుగుదేశం పార్టీ కార్యకర్త కావడం, సభ్యత్వం ఉండటంతో ఎమ్మెల్యే సునీత చొరవతో ఆమెకు పార్టీ నుంచి ఐదు లక్షల ఇన్సూరెన్స్ వచ్చింది. మంత్రి నారా లోకేష్ నుంచి వచ్చిన ఇన్సూరెన్స్ పత్రాన్ని సావిత్రమ్మ కుమారుడు మణివర్ధన్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎప్పుడూ లేనివిధంగా నియోజకవర్గంలో రికార్డ్ స్థాయిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఎంతోమందికి సాయం అందించామన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్యం విషయంలో ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుంటుందన్నారు. పార్టీలో కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండాలన్న ఉద్దేశంతో వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు సాయం అందుతోందన్నారు. దేశంలో ఏ పార్టీ కూడా కార్యకర్తల సంక్షేమం గురించి ఈ విధంగా ఆలోచించడం లేదన్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తల తరపున అధినేత చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి





**గుంతకల్,మే08.అక్షర టైమ్స్:** -ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణం నందు గల మున్సిపల్ ఆఫీస్ పక్కలో ఉన్న అన్న క్యాంటీన్ ఉదయం పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి అలాగే ప్రజలను అన్ని సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు ప్రజలు మాట్లాడుతూ అన్ని సక్రమంగా అందుతున్నాయి అని చెప్పారు అలాగే క్యాంటీన్ వర్కర్స్ కు చెబుతూ క్యాంటీన్ ప్రతిరోజు శుభ్రంగా ఉంచాలని చెప్పారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి తో పాటు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్పస్వామి జాతరలో ప్రత్యేక ఆకర్షణగా బడుగు బలహీన వర్గాల నేత స్థానికుడు బెస్తర పల్లి జీకే కృష్ణమూర్తి



**కళ్యాణదుర్గం,మే08.అక్షర టైమ్స్:** కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కంబదూరు మండలం, ములకనూరు గ్రామంలో వైభవంగా కొనసాగుతున్న శ్రీ తిమ్మప్పస్వామి జాతరలో వైసీపీ బీసీ నేత బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జాతర సందర్భంగా నిర్వహించిన విందు కార్యక్రమానికి హాజరై మాజీ ఎంపీపీ ములకనూరు గోవిందు స్వగృహంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అండేపల్లి బాబు రెడ్డి, కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నూతిమడుగు రాజగోపాల్, రాళ్లనంతపురం అమర్, అండేపల్లి రమేష్, తిప్పేపల్లి ముకుంద్, కొత్తూరు వీరేష్ యాదవ్, దొడగట్ట సూరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్ పట్టణంలో ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ అడ్మిషన్లు వాటిపై తక్షణమే చర్యలు



**గుంతకల్,మే08.అక్షర టైమ్స్:** -ప్రతినిధి గుమ్మనూరు హరి రైట్ టు ఎడ్యుకేషన్ ఆర్టీఈ ఏ ఒక్క ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో కూడా 25% సీట్లను కేటాయించిన పక్షం లేదు గుంతకల్ మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ మస్తాన్ రావు ను సస్పెండ్ చేయాలి. (గ్రాణాఖ,) ఏవీఎస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది గుంతకల్ పట్టణంఈరోజు సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ అడ్మిషన్లపై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి (పి డి ఎస్ యు, నియోజకవర్గ కమిటీ కార్యదర్శి వి.వినోద్ (సూమా) అనంతపురం జిల్లా అధ్యక్షులు జి.వంశీ మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకముందే విచ్చలవిడిగా బహిరంగంగా గడప గడప వీధి వీధి తిరుగుతూ అడ్మిషన్లు సేకరిస్తున్నారు. అదేవిధంగా గుంతకల్ పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఏ ఒక్క స్కూల్ లకు సరైనటువంటి బిల్డింగ్ పర్మిషన్ కానీ, ఫైర్ సర్టిఫికెట్ కానీ, శానిటేషన్ సర్టిఫికెట్ కానీ, లేవు అదేవిధంగా రైట్ టు ఎడ్యుకేషన్ ఆర్టిఈ యాక్ట్ 25% పర్సెంట్ ఏ ఒక్క ప్రైవేట్ కార్పొరేటర్ విద్యా సంస్థలో పాటించని పక్షాన లేదు. అదేవిధంగా విచ్చలవిడిగా ఫీజుల దోపిడీలు చేస్తూ బుక్స్ స్టాల్ నియంత్రణను నిరవహిన్నారు.ఇంత విచ్చలవిడిగా గుంతకల్ పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు దౌర్జన్యాలకు అరాచకాలకు హింసలకు పడుకుంటున్న పక్షంలో గుంతకల్ మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ మస్తాన్ రావు గుంతకల్ కి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయ్యింది. ఏ ఒక్క ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలో తీసుకున్న పక్షం లేదు .అదేపక్షంలోన గుంతకల్ పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు దోపిడీ చేస్తున్నారని విద్యార్థి తల్లిదండ్రులను హింసలకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎన్నోసార్లు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తన దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెక్కినట్టు ఉన్నారే కానీ ఏ ఒక్కరోజు కూడా పలానా ప్రైవేట్ స్కూల్ మీద చర్యలు తీసుకున్నాం.పలానా కార్పొరేట్ స్కూల్ మీద చర్యలు తీసుకున్నామని. ఏ ఒక్కరోజు కూడా ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా సమక్షంలో మాట్లాడిన పక్షమే లేదు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నటువంటి గుంతకల్ మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ మస్తాన్ రావు ను వెంటనే సస్పెండ్ చేసి గుంతకల్ పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు యొక్క అరాచకాలకు అడ్డుకట్టు వేయాలని విద్యార్థి సంఘాల గా మేము డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలోన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏవీఎస్, పి డి ఎస్ యు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# కిషోరి వికాసం బాల బాలికల సంరక్షణ అందరి బాధ్యత



**తాడిమర్రి,మే08.అక్షర టైమ్స్:** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ శ్రీ సత్యసాయి జిల్లా ఆదేశాల మేరకు మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ శ్రీ సత్యసాయి జిల్లా సూచనల మేరకు "కిషోరి వికాసం" వేసవి ప్రత్యేక ప్రచారం -2026 లో భాగంగా మే 1నుంచి జూన్ 10 వరకు నిర్వహించబడుతుంది. అందులో భాగంగా తాడిమర్రి మండలం నరసింపల్లి లోశుక్రవారం కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపును నిర్వహించబడినది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం 11 నుంచి 18సంవత్సరాల మధ్య వయస్సు గల కిశోరుల సాధికారతే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. విద్య, ఆరోగ్యం వ్యక్తిగత పరిశుభ్రత పోషణ, బాలల రక్షణ చట్టాలపై అవగాహనా ఆర్థిక సాక్షారత, కేరిర్ మార్గదర్శనం, సైబర్ భద్రత, లైఫ్ స్కిల్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తారని జిల్లా ఐ సి డి స్ లక్ష్మి ప్రసన్న తెలిపినారు. అలాగే ఈ కార్యక్రమం లో స్థానికసూపర్వై జరు లలితమ్మ మరియు అంగన్వాడీ వర్కర్స్ ప్రభావతి, అరుణకుమారి పాల్గొన్నారు

# ఎస్బీఐ ఉద్యోగుల సమ్మెకు సిద్ధం

- మే 25, 26 తేదీల్లో దేశవ్యాప్తంగా రెండు రోజుల పాటు ఆందోళనలు
- రెండు రోజులపాటు దేశవ్యాప్తంగా నిలిచిపోనున్న ఎస్బిఐ బ్యాంకు సేవలు




**ధర్మవరం,మే08.అక్షర టైమ్స్:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ దేశవ్యాప్తంగా మే 25 మరియు 26 తేదీల్లో రెండు రోజుల సమ్మె నిర్వహించనున్నట్లు ఎస్బీఐ స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ కర్నూలు మాడ్యూల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి. విద్యాసాగర్ తెలిపారు. ఈ మేరకు బ్యాంకు యాజమాన్యానికి అధికారిక సమ్మె నోటీసు అందజేసినట్లు వెల్లడించారు.గురువారం కర్నూలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 29 సంవత్సరాలుగా మెసెంజర్ ఉద్యోగాల నియామకాలు చేపట్టకపోవడం వల్ల సబ్ ఆర్డినేట్ కేడర్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. పదవీ విరమణల కారణంగా ఖాళీలు పెరిగిపోవడంతో ప్రస్తుతం క్లరికల్ సిబ్బంది అదనపు బాధ్యతలు నిర్వర్తించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఉద్యోగులపై తీవ్ర పనిభారం పడుతోందన్నారు. శాశ్వత స్వభావం గల పనులను అవుట్‌సోర్సింగ్ చేయడం ప్రమాదకర ధోరణి అని పేర్కొన్నారు. మెసెంజర్ సేవలు, నగదు నిర్వహణ, రికార్డు సంరక్షణ వంటి బాధ్యతలను అవుట్‌సోర్సింగ్ సిబ్బందితో నిర్వహించడం వల్ల ఉద్యోగ భద్రతకే కాకుండా ఖాతాదారుల సమాచార భద్రతకూ ముప్పు ఏర్పడుతోందని హెచ్చరించారు. కేవైసీ, ఖాతా వివరాలు లీక్ అయ్యే అవకాశాలు పెరుగుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా బ్యాంకుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల ఉద్యోగులు సెలవు రోజుల్లో కూడా పనిచేయాల్సి వస్తోందన్నారు. ఈ పరిస్థితి కొనసాగితే ప్రజారంగ బ్యాంకింగ్ వ్యవస్థ భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని తెలిపారు.ఉద్యోగుల వైద్య రీయింబర్స్‌మెంట్ పథకాన్ని సమగ్రంగా సవరించాలని, పెరుగుతున్న వైద్య ఖర్చులకు అనుగుణంగా మెడికల్ సదుపాయాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లోని సాంకేతిక సమస్యల వల్ల వేతనాలు, సెలవులు, సేవా ప్రయోజనాలకు సంబంధించిన ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. క్రాస్ సెల్లింగ్ పేరుతో ఉద్యోగులపై వ్యాపార ఒత్తిళ్లు పెంచడం వల్ల కస్టమర్లకు సరైన సమాచారం ఇవ్వకుండా బీమా మరియు ఇతర ఉత్పత్తులు విక్రయించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. ఇది ప్రజారంగ బ్యాంకుల విశ్వసనీయతను దెబ్బతీస్తుందని అన్నారు.ఇప్పటికే దేశవ్యాప్తంగా బ్యాడ్జ్ ధరించడం, మధ్యాహ్న నిరసనలు, మౌన దీక్షలు, ధర్నాలు సోషల్ మీడియా ప్రచారాలు, కాండిల్ మార్చ్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు.సమ్మెను విజయవంతం చేయాలని ఉద్యోగులు, కార్మికులు, ప్రజారంగ బ్యాంకింగ్ పరిరక్షణకు మద్దతు ఇచ్చే ప్రజలకు పిలుపునిచ్చారు.

# కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంకు ఒక లక్ష రూపాయలు విరాళం అందించిన కొత్తచెరువు గ్రామస్తులు



**గుంతకల్,మే08.అక్షర టైమ్స్:** -ప్రతినిధి గుమ్మనూరు హరి అనంతపురం జిల్లా గుంతకల్ మండలం కసాపురం గ్రామం పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామికి సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం మరుకుటపల్లి గ్రామస్తులు వి, పెద్ద నాగరాజు మరియు కుటుంబ సభ్యులతో వచ్చి ఆలయ అభివృద్ధికి గాను ఒక లక్ష రూపాయలు ను ఆలయ అధికారులకు అందజేశారు. అలాగే నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం పూజారులు స్వాగతం పలికి అర్చన హారతి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## టీబీ లేని దేశంగా మారుస్తాం టీబీ రహిత దేశంగా పని చేద్దాం

- చంద్రన్న సంచార చికిత్స సూపర్వైజర్ సత్యనారాయణ





**కళ్యాణదుర్గం,మే08.అక్షర టైమ్స్:** అనంతపురం జిల్లా కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామము నందు ఈరోజు ఉదయం చంద్రన్న సంచార చికిత్స వాహనము గ్రామంలో తిరుగుతూ టీవీ రోగం గురించి దాని లక్షణాలు, ఎలా మందులు వాడాలి అని గ్రామం లో చంద్రన్న సంచార్ వాహనం ద్వారా ప్రచారం చేసినారు ఈ కార్యక్రమం టివి రోగ నిర్ధారణ కోఆర్డినేటర్ సత్యనారాయణ శివకుమార్ ఆధ్వర్యంలో ఈ సంచార వాహనం ద్వారా ప్రజలకు చైతన్య పరుస్తూ టీవీ రోగం గురించి అనేక విషయాలు ప్రజలకు తెలియజేశారు,ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు అన్నీ ప్రభుత్వ ఆసుపత్రి యందు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంకాలం నాలుగు వరకు ఎవరైనా టీబీ అని అనుమానమున్న కేసులకు మా టీబీ యూనిట్ కళ్యాణదుర్గం యందు గళ్లపరీక్షలు చేస్తాము ప్రజలు న్యూనతను రూపుమాపి ముందుకు వచ్చి గళ్లపరీక్షలు ఏక్స్ రే సదుపాయం పొంది నిర్ధారణ చెందిన టీబీ వ్యాది గ్రస్తులు ఆరు నెలలు సంపూర్ణచికిత్స తీసుకుని ఆరోగ్యవంతులు కావాలని సంచార సంచార చికిత్స వైద్యాదికారి డాక్టర్ సోమేష్ కుమార్ మాట్లాడారు ఈకార్యక్రమం లో టీబీ సూపర్వైజర్స్ సత్యనారాయణ శివకుమార్ హెల్త్ సూపర్వైజర్ లీలావతి ఏం ఎల్ హెచ్ పి దేవమణి హెల్త్ అసిస్టెంట్ గోపాల్ మరియు ఆశాలు గ్రామపెద్దలు హాజరైనారు మనందరి పంతం టీబీ అంతం టీబీ ఓడిపోతుంది దేశం గెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఆసుపత్రి సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రేపు కళ్యాణదుర్గంలో వైసీపీ ఐటీ వింగ్, సోషల్ మీడియా విభాగాల ఆత్మీయ సమావేశం

- హాజరుకానున్న మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం,మే08.అక్షర టైమ్స్:** కళ్యాణదుర్గం పట్టణంలోని వైస్సార్సీపీ కార్యాలయంలో రేపు అనగా తొమ్మిదవ తారీకు ఉదయం పది గంటలకు సోషల్ మీడియా మరియు ఐటీ వింగ్ కార్యకర్తల "ఆత్మీయ సమావేశం" నిర్వహించబడుతుందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ మరియు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య హాజరవుతారు. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం వైయస్సార్సీపి పార్టీ బలోపేతంలో సోషల్ మీడియా పాత్ర మరియు భవిష్యత్తు కార్యాచరణపై ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నారు.కావున కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి సోషల్ మీడియా యాక్టివిస్టులు మరియు ఐటీ వింగ్ సభ్యులు తప్పనిసరిగా రేపు ఉదయం పది గంటల కల్లా పార్టీ కార్యాలయానికి చేరుకుని, ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని మనవి.

## క్రమశిక్షణతో పాటు విలువలు నేర్చుకుంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

- గోల్డెన్ బెల్స్ సొసైటీ అధ్యక్షుడు రాయ్ జోసెఫ్






**కళ్యాణదుర్గం,మే08.అక్షర టైమ్స్:** కళ్యాణదుర్గం పట్టణంలోని గోల్డెన్ బెల్స్ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల సన్మాన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ జిన్స్ జేవియర్ అధ్యక్షత వహించగా, గోల్డెన్ బెల్స్ సొసైటీ అధ్యక్షుడు రాయ్ జోసెఫ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్స్, మెమెంటోలు, నగదు బహుమతులు అందజేశారు. స్కూల్ టాపర్స్‌గా నిలిచిన గౌతమ్ రాజు (588/600), శరణ్య (588/600), లహరి (586/600), వికాస్ (584/600), విక్రమ్ (584/600)లకు ప్రత్యేకంగా నగదు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా రాయ్ జోసెఫ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి తల్లిదండ్రులు గర్వించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గోల్డెన్ బెల్స్ సొసైటీ కౌన్సిలర్ సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తారని తెలిపారు. నగదు బహుమతులు ఇవ్వడం ద్వారా విద్యార్థులతో పాటు వారి కుటుంబాలకు కూడా ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గోల్డెన్ బెల్స్ హైస్కూల్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ జాన్ పీటర్, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఫాదర్ జింటో, అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ అజయ్, ఫాదర్ శిబి, ఫాదర్ సిజో,ఉపాధ్యాయులు రూపేష్ సురేష్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో రైతు కిడ్నాప్ కలకలం

- భూ వివాదంతో ఇన్నోవాలో బలవంతంగా తీసుకెళ్లిన దుండగులు
- కారులోనే రైతుపై దాడి.. రూ.50 లక్షలు డిమాండ్
- ఫిర్యాదు అందుకున్న వెంటనే రంగంలోకి వన్‌టౌన్ పోలీసులు
- ఎన్ఎస్ గేట్ వద్ద ఇన్నోవా వాహనం అడ్డగింత
- ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వన్ టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్





**ధర్మవరం,మే08.అక్షర టైమ్స్:** ధర్మవరం,పట్టణంలో రైతు కిడ్నాప్ ఘటన తీవ్ర కలకలం రేపింది. ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం కమ్మవారిపల్లికి చెందిన ముసుగు నారాయణ అనే రైతును భూ వివాదం నేపథ్యంలో ప్రత్యర్థులు బలవంతంగా కారులో ఎక్కించి తీసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. ఘటనపై వెంటనే స్పందించిన వన్‌టౌన్ పోలీసులు కేవలం గంట నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. ఈ ఘటనపై వన్‌టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ, ముసుగు నారాయణకు సంబంధించిన భూమిపై 1997 సంవత్సరం నుంచి భూ తగాదా కొనసాగుతోందన్నారు.ఈ విషయంలో మూడు నెలల క్రితం ధర్మవరం ఆర్డీవో కోర్టులో నారాయణ దావా వేశారని తెలిపారు. ఆ కేసుకు సంబంధించిన మూడో వాయిదా కోసం శుక్రవారం ఆర్డీవో కార్యాలయానికి నారాయణ వచ్చాడన్నారు. అదే భూమి విషయంలో ప్రత్యర్థులైన కంద్యాల నారాయణ కుమారుడు రవి, అతని కుమారుడు అరుణ్‌తో పాటు మరో ఐదుగురు కలిసి నారాయణ ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన విషయాన్ని తెలుసుకుని, అందరూ చూస్తుండగానే బలవంతంగా ఇన్నోవా వాహనంలోకి ఎక్కించుకొని వెళ్లిపోయారని తెలిపారు. వాహనంలోనే నారాయణపై విచక్షణారహితంగా దాడి చేసి, "రూ.50 లక్షలు ఇస్తావా..లేక మా భూమి మాకు అప్పగిస్తావా" అంటూ బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు అన్నారు. అంతే కాకుండా రూ.50 లక్షలకు ప్రామిసరీ నోట్ కూడా రాయించుకున్నట్లు బాధపడుతూ వెల్లడించారు అని తెలిపారు.ఈ ఘటనపై నారాయణ కుమారుడు వెంటనే వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు అప్రమత్తమై నిందితులను వెంబడించారు. ఎన్ ఎస్ గేట్ సమీపంలో ఇన్నోవా వాహనాన్ని అడ్డుకుని ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్సై ఉమాదేవి, వన్ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొన్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సాయం - నేడు కొత్త జీవితం

- అనాథగా మిగిలిన అక్షర పుత్రుడికి అండగా 'ఇన్ఫినిటీ'
- మానవత్వాన్ని చాటుకున్న చారిటబుల్ ట్రస్ట్





**కళ్యాణదుర్గం,మే08.అక్షర టైమ్స్:** కంబదూరు మండలం కేంద్రంలో ఒక వేద బ్రాహ్మణుడి కథ ఇది వివరాలకు పోతే విధి ఆడిన వింత నాటకంలో అక్షరాలు నేర్పిన గురువు బిడ్డ, అక్షరాలూ రాని అనాథలా రోడ్డున పడడం ఎందరినో కలిచివేసింది. కంబదూరు మండల కేంద్రానికి చెందిన ఒక బ్రాహ్మణ ఉపాధ్యాయుడి కుమారుడు వెంకటేశ్వర ప్రసాద్, గత కొంతకాలంగా దిక్కుతోచని స్థితిలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది.?ఈ దీనగాథ గురించి తెలుసుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ కేవలం సానుభూతి చూపడమే కాకుండా, ఆ బాధితుడికి అండగా నిలబడి అపురూపమైన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.

### మొన్న సాయం.. నేడు కొత్త జీవితం

మొన్నటి వరకు ఆకలితో అలమటించిన వెంకటేశ్వర ప్రసాద్‌కు తక్షణ సాయం అందించిన ట్రస్ట్ ప్రతినిధులు, ఆయన సంరక్షణ బాధ్యతను కూడా భుజాన వేసుకున్నారు. అందులో భాగంగా ఈరోజు ఒక కీలక అడుగు ముందుకు వేశారు.

**మార్పుకు శ్రీకారం :** ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి వెంకి, వెంకటేశ్వర ప్రసాద్‌ను ఎంతో ప్రేమతో, ఓపికతో ఒప్పించి ఆయనకు క్షురకర్మ హెయిర్ కటింగ్ చేయించారు.

**నూతన రూపం :** అనంతరం ఆయనకు శుభ్రంగా స్నానం చేయించి, కొత్త బట్టలు ధరింపజేశారు. భిక్షాటకుడుగా ఉన్న వ్యక్తిని ఒక గౌరవప్రదమైన మనిషిగా మార్చి, ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు.

### కృతజ్ఞతలతో గద్గద స్వరమైన వేళ

తమ కుటుంబ సభ్యుడిలా భావించి ఆదరించినందుకు వెంకటేశ్వర ప్రసాద్ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఫోన్ ద్వారా సంభాషించి, తనకు పునర్జన్మను ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఒకప్పుడు సమాజంలో గౌరవం పొందిన కుటుంబం నుంచి వచ్చి, నేడు రోడ్డున పడిన నాకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ వారు దేవుడిలా అండగా నిలిచారు.అని ఆయన ఆవేదనతో కూడిన ఆనందాన్ని వ్యక్తం చేశారు.కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడమే పరమార్థంగా భావిస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల కృషిని కంబదూరు ప్రజలు వేనోళ్ల కొనియాడుతున్నారు. బాధ్యత గల సమాజం అంటే ఇలాగే ఉండాలని వారు నిరూపిస్తున్నారు.

# రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న రెవెన్యూ అధికారులు



**తాడిమర్రి,మే08.అక్షర టైమ్స్:** రిజిస్టర్ భూములను సైతం ఇతరులకు కట్టబెట్టిన రెవెన్యూ అధికారులు, బాధిత రైతుల నుండి పది లక్షల రూపాయలు డిమాండ్ చేసిన తహసిల్దార్, కూటమిలో భాగస్వామ్యులై ఉండి సొంత పార్టీ వారికోసం ధర్నాలు చేయాల్సి రావడం దురదృష్టకరం, వైసీపీ నాయకులకు తొత్తుగా వివరిస్తున్న తాసిల్దార్ పై చర్యలు చేపట్టాలి, టిడిపిమండల ప్రధాన కార్యదర్శి ముసుగు శ్రీనివాసులు, మండలంలో విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని రిజిస్టర్ అయినభూములను సైతం ఇతరుల పేరుతో అక్రమంగా రికార్డుల్లోకి ఎక్కించి లక్షల రూపాయలు దోచుకుంటున్నారని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ముసుగుశ్రీనివాసులు టిడిపి మహిళా నాయకురాలు పోట్ల మత్రి సీతారామలక్ష్మితదితరులు రెవెన్యూ అధికారులపై మండిపడ్డారు.శుక్రవారం బాధిత రైతుల తరఫున తాసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి రెవెన్యూ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం అగ్రహారం పొలం సర్వే నంబర్ 527,లో4,50 ఎకరాల భూమిని 1975 సంవత్సరంలో ఆత్మకూరు గ్రామానికి చెందిన ముసుగు చిన్నప్ప అనే వ్యక్తితోబత్తలపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన ముసుగు నారాయణస్వామి కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించుకోవడం జరిగిందని కొనుగోలు చేసిన రైతు నారాయణస్వామి సదరు భూమిని ఆన్ లైన్ లో ఎక్కించుకోకపోవడంతో అదే అదునుగా భావించిన ముసుగు చిన్నప్ప భార్య రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై తమ భర్త పేరుతో ఉన్న భూమిని తన పేరిట అక్రమంగా ఆన్ లైన్లో ఎక్కించుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం అదేభూమిని పత్రపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళకు విక్రయించి బాధిత రైతునునిండా ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ భూమిని తన పేరిట మార్చాలని రెవెన్యూ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినాఅధికారుల్లో ఎలాంటి స్పందన లేదని ఆవేదన చెందారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాల్సిన తహసీల్దార్ బాధిత రైతులతో 10 లక్షల రూపాయల లంచండిమాండ్ చేశారని అన్నారు. తహసిల్దార్ అడిగిన లంచం డబ్బులు ఇవ్వడానికి బాధిత రైతు నిరాకరించడంతో సదరు భూమినిఅక్రమంగా కొన్న వారి ద్వారా కోర్టులో దావా వేయించారని విమర్శించారు.కూటమిలో భాగస్వామ్యులై ఉండి కూడా తమ వారి న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం కార్యాలయం వద్ద ధర్నా చేయడం దురదృష్టమని అన్నారు.రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ వైసిపి వారికి తొత్తుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. టిడిపి నాయకులంటే ఆయనకు చులకన బావమని వారిని పూచిక పుల్లతో సమానంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోటిడిపి నాయకులు కార్యకర్తలు అధికార పక్షంలో ఉన్నామా లేక ప్రతిపక్షంలో ఉన్నామా అని చర్చించుకోవాల్సిన అవసరం వచ్చిందని అన్నారు. బాధిత రైతుల పక్షాన పోరాడుతున్నందుకు రెవెన్యూ అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై తమపైనే కేసులు పెట్టించుటకు సిద్ధపడ్డారని అన్నారు. సదరు భూమిపై కోర్టులో వ్యవహారం నడుస్తుండగానే అక్రమంగా భూమిని చేయించుకున్న వారు పొలంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారని వ్యవహారం కోర్టులో ఉండగా వారు ఎలా భూమిలోకి ప్రవేశిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ అధికారులు స్పందించి బాధిత రైతుకు న్యాయం చేయాలని కోరారు.

## అమెరికా వస్తువులపై జీరో టారిఫ్‌కు ఇండియా ఒప్పుకుంది డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన



అమెరికాతో కొత్త వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా వస్తువులపై సుంకాలను సున్నాకి తగ్గించడానికి భారతదేశం ముందుకొచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే, దీనిపై భారత ప్రభుత్వం ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. ట్రంప్ తన మిడ్‌ఈస్ట్ పర్యటనలో ఖతార్‌లోని దోహాలో జరిగిన వ్యాపార రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మొదట ఆపిల్ తన ఐఫోన్ కోసం తయారీ ప్లాంట్లను ఎక్కడ నిర్మించాలనే ప్రణాళికలను చర్చించారు. కాగా కొన్ని వారాల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇండియా నుండి దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 26 శాతం పరస్పర సుంకాన్ని ప్రకటించారు. ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలకు ప్రతిస్పందనగా కొన్ని అమెరికన్ ఉత్పత్తులపై ప్రతీకార దిగుమతి సుంకాన్ని విధించాలని భారత ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ చర్య రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం జరుగుతున్న చర్చలపై నీలినీడలు పడే అవకాశం ఉందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ భావిస్తోంది. ఈ విషయంపై అమెరికా భారత్‌తో సంప్రదింపులు జరిపినా లేదా సుంకాలను ఉపసంహరించుకున్నా ఒక తీర్మానం రావచ్చని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ తెలిపింది. లేకపోతే, ఇండియా ప్రతీకార దిగుమతి సుంకాలు జూన్ ప్రారంభంలో అమల్లోకి రావచ్చు. ఇది అమెరికా ఎగుమతిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నిర్ణయం వాణిజ్య ఘర్షణలను మరింత తీవ్రతరం చేస్తుంది. ఉక్కు, అల్యూమినియం వాటి ఉత్పన్న ఉత్పత్తులపై అమెరికా విధించే భద్రతా సుంకాలను లక్ష్యంగా చేసుకుని ఒక ముఖ్యమైన చర్యలో అమెరికాకు మంజూరు చేసిన వాణిజ్య రాయితీలను నిలిపివేయాలనే ఉద్దేశ్యాన్ని భారత ప్రభుత్వం అధికారికంగా ప్రపంచ వాణిజ్య సంస్థ°కి తెలియజేసింది. ప్రతిపాదిత రాయితీల సస్పెన్షన్ ఎంపిక చేసిన %ఖా% ఉత్పత్తులపై సుంకాలను పెంచే రూపంలో ఉండవచ్చు. ఇండియా ఇంకా ఆ వస్తువుల జాబితా వెల్లడించనప్పటికీ, 2019లో ఇదే విధమైన చర్యలో బాదం, యాపిల్స్ నుండి రసాయనాల వరకు 28 ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను విధించింది.

## జియో నుంచి రెండు అద్భుతమైన ప్లాన్స్.. ఏడాది వ్యాలిడిటీ.. నెలకు కేవలం రూ.155




ఈ ప్లాన్ ఒక సంవత్సరం అంటే పూర్తి 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత వాయిస్ కాలింగ్, 3600 ఉచిత కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో కూడా వినియోగదారులకు జియో సినిమా, జియో టీవీ ఉచిత సౌకర్యం లభిస్తుంది. పదే పదే.. జియో తన కస్టమర్ల కోసం రెండు కొత్త ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లను ప్రారంభించింది. ఈ ప్లాన్లు డేటా అవసరం లేకుండా కాల్స్, మాత్రమే ఉపయోగించే వ్యక్తుల కోసం రూపొందించింది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఈ ప్లాన్లు ప్రారంభించింది. దీనిలో అన్ని టెలికాం కంపెనీలు చౌక కాల్స్, లతో రీఛార్జ్‌లను అందించాలని కోరాయి.

**మొదటి ప్లాన్: రూ. 458:**

ఈ ప్లాన్‌లో కస్టమర్లకు 84 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. ఇందులో అపరిమిత వాయిస్ కాలింగ్, 1000 ఉచిత ఉన్నాయి. దీనితో పాటు, వినియోగదారులు వంటి వీడియో యాప్‌లకు ఉచిత యాక్సెస్‌ను కూడా పొందుతారు. డేటా అవసరం లేకుండా కాల్స్ చేయడం, పంపడం మాత్రమే ఇష్టపడే వారికి ఈ ప్లాన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనితో పాటు, ఈ ప్లాన్ భారతదేశంలోని ఏ నెట్‌వర్క్‌లోనైనా ఉచిత జాతీయ రోమింగ్ సౌకర్యాన్ని కూడా కలిగి ఉంది. ఈ ప్లాన్ ఖర్చు రోజుకు 5 రూపాయలు.

**రెండవ ప్లాన్ రూ. 1958**

ఈ ప్లాన్ ఒక సంవత్సరం అంటే పూర్తి 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత వాయిస్ కాలింగ్, 3600 ఉచితలను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో కూడా వినియోగదారులకు జియో సినిమా, జియో టీవీ ఉచిత సౌకర్యం లభిస్తుంది. పదే పదే రీఛార్జ్ చేసుకోవాలనుకోని వారికి ఈ ప్లాన్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది ఏడాది పొడవునా కాల్స్, మెసేజ్‌ల టెన్షన్‌ను తొలగిస్తుంది. ఈ ప్లాన్ ఖర్చు రోజుకు రూ.5, అంటే నెలకు రూ.155. ఈ కొత్త ప్లాన్‌లతో పాటు, జియో తన పాత రూ.479, రూ.1899 ప్లాన్‌లను నిలిపివేసింది. రూ.479 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో 6% డేటాను అందించగా, రూ.1899 ప్లాన్ 336 రోజుల చెల్లుబాటుతో 24% డేటాను అందించింది.

**ఈ ప్రణాళిక ఎవరికి పని చేస్తుంది?**

జియో ఈ కొత్త వాయిస్-ఓన్లీ ప్లాన్‌లు మొబైల్‌ను మాట్లాడటానికి, పంపడానికి మాత్రమే ఉపయోగించే వ్యక్తుల కోసం. ఇది తక్కువ ఖర్చుతో మెరుగైన సౌకర్యాలను పొందేందుకు వీలు కల్పిస్తుంది. తరచుగా రీఛార్జ్ చేసుకునే ఇబ్బంది నుండి వారికి ఉపశమనం కలిగిస్తుంది. ఈ ప్రణాళికలు సీనియర్ సిటిజన్లు, సాధారణ వినియోగదారులు, ఫీచర్ ఫోన్ వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటాయి.

## అమ్మకానికి భూములు.. రూ.1,000 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యం

న్యూఢిల్లీ/ముంబై, మే 15 : పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన ప్రభుత్వ రంగ టెలికం సంస్థలు భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్), మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్ (ఎంటీఎన్ఎల్) స్థిరీకరణకు.. వాటి భూములను అమ్మే దిశగా కేంద్ర ప్రభుత్వం వెళ్తున్నది. ఇందులో భాగంగానే ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) దాదాపు రూ.1,000 కోట్ల విలువైన భూములను విక్రయించాలని చూస్తున్నట్టు సంబంధిత అధికారి ఒకరు చెప్తున్నారు. తద్వారా ఆయా సంస్థల రుణ భారాన్ని తగ్గించవచ్చని, వాటి ద్రవ్యలభ్యతను కూడా పెంచవచ్చని అంటున్నారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ప్రభుత్వ రంగ సంస్థల శాఖ (డీపీఈ) భూములను గుర్తించగా.. వీటిని వీలైతే అమ్మడమో లేదా లీజుకు ఇవ్వడమో చేసే ఆలోచనలో మోదీ సర్కారు ఉన్నది. కాగా, బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌కు దేశంలోని ప్రధాన నగరాల్లో భూములుండగా.. 2-3 చోట్ల భూములను అమ్మకానికి తీసుకురాబోతున్నారు. ఈ ఏడాదిలోనే వీటిని అమ్మవచ్చని, రూ.1,000 కోట్లు రావచ్చని అంచనా.

### సర్కారీ వైఫల్యం

ప్రభుత్వ సంస్థలే అయినప్పటికీ మార్కెట్‌లో ప్రైవేట్ రంగ కంపెనీలతో పోటీపడలేక బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ చతికిలపడ్డాయి. అయితే ఇందుకు కారణం కేంద్ర ప్రభుత్వ పెద్దలేనన్న విమర్శలు ఆయా సంస్థల ఉద్యోగ సంఘాలు, ఆర్థిక విశ్లేషకుల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా స్పెక్ట్రం కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలాచాలా నష్టపర్చిందన్న వాదనలున్నాయి. దీంతో ఏండ్ల తరబడి నెట్‌వర్క్‌ను విస్తరించలేక, సిగ్నలింగ్ లోపాలతో సబ్‌స్క్రైబర్లు దూరమైపోతున్నారు. మరోవైపు ఆదాయం లేక, నిర్వహణ భారమై అప్పుల ఊబిలో కూరుకుపోయాయని చెప్తున్నారు. రుణ చెల్లింపుల్లో ఎంటీఎన్ఎల్ విఫలమవుతుండటంతో రుణదాతల (బ్యాంకర్ల)తో క్యాబినెట్ సెక్రటరీ టీవీ సోమనాథన్ శుక్రవారం సమావేశమవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది.

గత ఏడాది నవంబర్ నాటికి బీఎస్ఎన్ఎల్ రుణ భారం రూ.23,297 కోట్లు.

ఈ ఏడాది మార్చి 31 నాటికి రూ.33,000 కోట్లు దాటిన ఎంటీఎన్ఎల్ మొత్తం అప్పులు.

బ్యాంకులకు రూ.8,346 కోట్లను చెల్లించడంలో విఫలమైన ఎంటీఎన్ఎల్.

## స్టన్నింగ్ లుక్స్‌తో కిర్రాక్ ఫీచర్స్‌తో నయా బైక్స్.. ఫీచర్స్ తెలిస్తే మైండ్ బ్లాంక్







భారతదేశంలో యువత బైక్ రైడింగ్‌ను అమితంగా ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా గ్రామాలకు తగ్గతున్న ప్రజారవాణా సౌకర్యాల నేపథ్యంలో ప్రతి ఇంటికి ఓ బైక్ ఉండడం పరిపాటిగా మారింది. అలాగే ఈ బైక్స్ మైలేజ్‌తో పాటు సూపర్ లుక్స్‌తో ఉండాలని కొనుగోలుదారులు కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో 125 సీసీ వెర్షన్‌లో భారత్‌లో అందుబాటులో ఉన్న టాప్ బైక్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. హీరో ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ అధునాతన ట్యాంక్ ఎక్స్‌టెన్షన్లతో ఉంటుంది. ముఖ్యంగా స్టైలిష్ ఎల్ఈడీ లైటింగ్ యువతను అమితంగా ఆకర్షిస్తుంది. ఫుల్ ఎల్ఈడీ లైటింగ్ 124.7 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. ఈ బైక్ 11.4 హెచ్‌పీ, 10.5 ఎన్ఎం టార్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 96,425 (ఎక్స్-షోరూమ్)గా ఉంది. హీరో ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ అధునాతన ట్యాంక్ ఎక్స్‌టెన్షన్లతో ఉంటుంది. ముఖ్యంగా స్టైలిష్ ఎల్ఈడీ లైటింగ్ యువతను అమితంగా ఆకర్షిస్తుంది. ఫుల్ ఎల్ఈడీ లైటింగ్ 124.7 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. ఈ బైక్ 11.4 హెచ్‌పీ, 10.5 ఎన్ఎం టార్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 96,425 (ఎక్స్-షోరూమ్)గా ఉంది.

1 / 5

హోండా ఎస్‌పీ-125 బైక్ స్పోర్టీ డిజైన్, చక్కని గ్రాఫిక్స్, క్రిస్పీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్‌తో ఆకట్టుకుంటుంది. ఈ బైక్ 10.9 పీఎస్, 10.9 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 123.94 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. అలానే ఈ బైక్ ధర రూ. 92,678 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. హోండా ఎస్‌పీ-125 బైక్ స్పోర్టీ డిజైన్, చక్కని గ్రాఫిక్స్, క్రిస్పీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్‌తో ఆకట్టుకుంటుంది. ఈ బైక్ 10.9 పీఎస్, 10.9 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 123.94 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. అలానే ఈ బైక్ ధర రూ. 92,678 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది.

2 / 5

బజాజ్ పల్సర్ ఎన్ఎస్-125 బైక్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు అనువుగా ఉండేలా డిజైన్ చేశారు. రేసింగ్ లుక్‌తో పెరిమీటర్ ఫ్రేమ్, అగ్రెసివ్ బాడీవర్క్ ఆకట్టుకుంటాయి. 124.45 సీసీ ఇంజిన్‌తో వచ్చే ఈ బైక్ 11.99 పీఎస్, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 99,994 (ఎక్స్-షోరూమ్) ధర నుంచి అందుబాటులో ఉంటుంది. బజాజ్ పల్సర్ ఎన్ఎస్-125 బైక్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు అనువుగా ఉండేలా డిజైన్ చేశారు. రేసింగ్ లుక్‌తో పెరిమీటర్ ఫ్రేమ్, అగ్రెసివ్ బాడీవర్క్ ఆకట్టుకుంటాయి. 124.45 సీసీ ఇంజిన్‌తో వచ్చే ఈ బైక్ 11.99 పీఎస్, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 99,994 (ఎక్స్-షోరూమ్) ధర నుంచి అందుబాటులో ఉంటుంది.

3 / 5

బజాజ్ పల్సర్ ఎన్-125 సూపర్ స్టైలిష్ లుక్‌తో వస్తుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, ఎడ్జీ ఇంధన ట్యాంక్ వంటివి బైక్ లుక్‌ను ప్రీమియంగా చేస్తుంది. ఈ బైక్ 11.8 హెచ్‌పీ, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 124.58 సీసీ ఎయిర్ కూల్డ్ ఇంజిన్పై నడుస్తుంది. ఈ బైక్ ధర దాదాపు రూ. 93,158 (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులో ఉంటుంది. బజాజ్ పల్సర్ ఎన్-125 సూపర్ స్టైలిష్ లుక్‌తో వస్తుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, ఎడ్జీ ఇంధన ట్యాంక్ వంటివి బైక్ లుక్‌ను ప్రీమియంగా చేస్తుంది. ఈ బైక్ 11.8 హెచ్‌పీ, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 124.58 సీసీ ఎయిర్ కూల్డ్ ఇంజిన్పై నడుస్తుంది. ఈ బైక్ ధర దాదాపు రూ. 93,158 (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులో ఉంటుంది.

4 / 5

టీవీఎస్ రైడర్ 125 కమ్యూటర్ బైక్ గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకర్షిస్తుంది. ఫంకీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, షార్ప్ బాడీ లైన్స్, డిజిటల్ డిస్ప్లే, సీటు కింద స్టోరేజీ ఫెసిలిటీలు అందుబాటులో ఉన్నాయి. 124.8 సీసీ ఇంజిన్ ద్వారా వచ్చే ఈ బైక్ 11.22 హెచ్‌పీ, 11.75 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల రోజువారీ రైడ్లకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 87,010 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. టీవీఎస్ రైడర్ 125 కమ్యూటర్ బైక్ గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకర్షిస్తుంది. ఫంకీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, షార్ప్ బాడీ లైన్స్, డిజిటల్ డిస్ప్లే, సీటు కింద స్టోరేజీ ఫెసిలిటీలు అందుబాటులో ఉన్నాయి. 124.8 సీసీ ఇంజిన్ ద్వారా వచ్చే ఈ బైక్ 11.22 హెచ్‌పీ, 11.75 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల రోజువారీ రైడ్లకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 87,010 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది.

## ధర్మవరం పట్టణంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

- ప్రజల నుంచి ఎక్కువగా వాటిపైనే ఫిర్యాదులు ఉన్నాయి
- విద్యుత్ శాఖ అధికారులకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి
- ప్రజా దర్బార్ కార్యక్రమంలో పలు సమస్యలపై శ్రీరామ్ కు వినతులు
- రూ.5.92 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్



ధర్మవరం,మే08.అక్షర టైమ్స్: ధర్మవరం పట్టణంలోని చాలా కాలనీల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని.. వాటి పరిష్కారం దిశగా అధికారుల చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ సూచించారు. ధర్మవరం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు కాలనీల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఇందులో ముఖ్యంగా విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. విద్యుత్ లైన్లు, స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్లు వంటి సమస్యల గురించి శ్రీరామ్ కు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, భూ సమస్యలు, పింఛన్లు వంటి వాటిపై కూడా అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో ఇటీవల ఎక్కువగా విద్యుత్ సమస్యలు కనిపిస్తున్నాయని వాటిపైనే ప్రజలు ఎక్కువగా అర్జీలు ఇచ్చారన్నారు. ప్రజలు ఎక్కువగా విధ్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటి పరిష్కారం దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య తెలిసిన వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్తున్నామని ఆయన వివరించారు. పట్టణంలో చాలా చోట్ల డ్రైనేజీ సమస్యలు కూడా కనిపిస్తున్నాయని మున్సిపల్ అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. పింఛన్లు, రేషన్ కార్డులు త్వరలోనే మంజూరయ్యే అవకాశం ఉందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శ్రీరామ్ తెలిపారు.


**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్**



ధర్మవరం నియోజకవర్గంలోని పలువురికి పరిటాల శ్రీరామ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం, తాడిమర్రి, ముదిగుబ్బ, బత్తలపల్లి మండలాలతో పాటు పట్టణానికి చెందిన మొత్తం 15 మందికి రూ.5.92 లక్షలు విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో 23 నెలల్లో 375 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించినట్లు చెప్పారు. మొత్తం 2 కోట్ల 40లక్షల రూపాయల సాయం అందిందన్నారు. గతంలో ఎప్పుడు ఈ విధంగా సాయం అందించిన దాఖలాలు లేవన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా స్పందిస్తున్నారని..అడిగిన వెంటనే తగిన సాయం చేస్తున్నారని అన్నారు. వైద్యం విషయంలో ఏ ఒక్కరు ఇబ్బంది పడకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## ఎండలతో కార్లకు తీవ్ర నష్టం.. ఈ చిట్కాలు పాటిస్తే ఉపశమనం..

వేసవి నేపథ్యంలో ఎండలు విపరీతంగా పెరిగిపోయాయి. ఉదయం 8 గంటలు దాటితే చాలు సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఒక మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ రోడ్లపై జన సంచారం కనిపించడం లేదు. అత్యవసర పనులైతే తప్ప మామూలుగా ఎవ్వరూ బయటకు రావడం లేదు. ఎండ వేడిమి నుంచి రక్షించుకోవడానికి ప్రజలు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే ఎండ వల్ల మనుషులకే కాదు కార్లకు కూడా అనేక నష్టాలు కలుగుతాయి. వాటిని కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఈ నేపథ్యంలో ఎండ నుంచి కార్లను రక్షించుకునే చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం. దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి సమయంలో కార్లను కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఎండలో డ్రైవింగ్ చేయడం వల్ల మీకు అసౌకర్యం కలగడంతో పాటు కారుకూ నష్టం వాటిల్లుతుంది. ముఖ్యంగా విండ్ షీల్డ్ పగుళ్లు తీస్తుంది. పెయింట్ వాడిపోయే ప్రమాదం ఉంది. అధిక వేడి కారణంగా టైర్లు హీటెక్కిపోతాయి. ఇలాంటి సమయంలో ఈ కింద తెలిసిన విధంగా కార్లను సంరక్షించుకోవాలి. ఎండా కాలంలో కారును వాడకుండా ఇంటిలోనే ఉంచడం కుదరదు. మన అవసరాలకు అనుగుణంగా దాన్ని ఉపయోగించుకోవాలి. కాబట్టి సాధ్యమైనంత వరకూ కారును నీడ కింద పార్కు చేయాలి. ఎందుకంటే సుమారు 30 నిమిషాల పాటు కారు ఎండలో ఉంటే లోపలి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయి. ప్రయాణం సమయంలో ఒక అరగంట పాటు చెట్ల కింద ఆపడం వల్ల మీతో పాటు కారుకు మంచి జరుగుతుంది. క్యాబిన్ చల్లబడడమే కాకుండా పెయింట్, డాష్ బోర్డు లో పగుళ్లు రాకుండా ఉంటాయి. పార్కింగ్ చేసే ప్రదేశాల్లో నీడ లేనప్పుడు సన్ షేడ్ లు, విండో నైజర్లను ఉపయోగించుకోవాలి. ఇవి సూర్యరశ్మిని నిరోధించి, కారు లోపలి భాగాన్ని చల్లగా ఉంచుతాయి. ముందు వెనుక ఉన్న కిటికీలపై వీటిని



ఉంచడం మంచిది. అదే సమయంలో స్టీరింగ్ వీల్, సీట్లపై తువాళ్లు కప్పడం మర్చిపోవద్దు. తువాళ్లపై నీటిని చల్లడం వల్ల మరింత చల్లదనం అందుతుంది. ఈ పద్ధతులు కారు లోపల భాగం వేడెక్కకుండా చూడటానికి ఎంతో సహాయ పడతాయి.

**ఒక్కసారి ఛార్జ్‌తో 449 కిలోమీటర్లు జాలీ జాలీగా..**

బయట గాలి కారు లోపలకు వెళ్లడానికి వీలుగా, లోపలి భాగం వేడెక్క కుండా ఉండేందుకు కొద్దిగా కిటికీల తెరవడం చాలా మంచిది. దీని వల్ల లోపలి గాలి బయటకు, బయట గాలి లోపలకు వెళ్లి ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. ఇటీవల సౌరశక్తితో పనిచేసే ఫ్యాన్లు ఎక్కువగా తయారవుతున్నాయి. వాటిని కారులో ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇంజిన్ ఆఫ్ లో ఉన్నప్పుడు క్యాబిన్ ఉష్ణోగ్రతను సరి చేస్తాయి. ఎండలో పార్కు చేసిన సమయంలోనూ ఉపయోగపడతాయి.

## మీ అద్దెదారు, ఉద్యోగి మీకు ఇచ్చే ఆధార్ నకిలీదా? కాదా? గుర్తించడం ఎలా?

ఈ రోజుల్లో చాలా మంది నకిలీ ఆధార్ కార్డులను తయారు చేసుకుంటున్నారు. సాధారణంగా ఎవరైనా ఇంట్లో అద్దెకు దిగితే ఇంటి యజమాని ఆధార్ కార్డు జిరాక్స్‌ను అడుగుతాడు. అలాంటి సమయంలో అద్దెకు ఉండేవారు, లేదా ఉద్యోగులు నకిలీ ఆధార్‌కార్డును సమర్పించుకుంటారు. మరి వారి ఆధార్ నకిలీదా? ఒరిజినలా? తెలుసుకోవడం ఎలా? ఆధార్ కార్డు ఒక ముఖ్యమైన పత్రం. నేడు అది ప్రతి భారతీయుడి గుర్తింపుతో ముడిపడి ఉంది. ఏ పనికైనా ఆధార్ కార్డు ఖచ్చితంగా అవసరం. అటువంటి పరిస్థితిలో చాలా మంది స్కామర్లు, బయటి వ్యక్తులు నకిలీ ఆధార్ కార్డుల సహాయం తీసుకుంటున్నారు. అందువల్ల ఆధార్ కార్డును ధృవీకరించడం ముఖ్యం. ఇంటి నుండే వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా ఆధార్ కార్డును ఎలా ధృవీకరించాలో తెలుసుకుందాం.

**మొబైల్ యాప్ ద్వారా ఎలా ధృవీకరించాలి?**

**ఆధార్ కార్డును నియంత్రించే సంస్థ యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్ ద్వారా మీరు నకిలీ ఆధార్ కార్డును క్షణాల్లో తెలుసుకోవచ్చు.**

1. ముందుగా మీరు ప్లే స్టోర్ నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
2. ..డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత మీరు లాగిన్ అవ్వాలి.
3. లాగిన్ అయిన తర్వాత, మీరు ఇక్కడ ఇచ్చిన మై ఆధార్ విభాగానికి వెళ్లాలి.
4. ఇక్కడ మీరు ఆధార్ వివరాలు, స్థానాన్ని నమోదు చేయాలి.
5. ఆ తర్వాత ఆధార్ కార్డు నకిలీదా కాదా అని మీకు తెలుస్తుంది.




**కోడ్‌తో తనిఖీ చేయాలా?**

ఇప్పుడు కొత్త ఆధార్ కార్డులో ద్వారా కోడ్ కూడా అందించింది. ఆ వ్యక్తికి సంబంధించిన మొత్తం సమాచారం ఈ కోడ్‌లో ఉంటుంది. వీటిలో పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోటో మొదలైనవి ఉన్నాయి.

1. ముందుగా మీరు ప్లే స్టోర్ నుండి ఆధార్ స్కానర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
2. దీని తర్వాత ఈ యాప్ ద్వారా ఆధార్ కార్డులో ఇచ్చిన కోడ్‌ను స్కాన్ చేయండి.
3. ఆ తర్వాత మీరు వివరాలను చూస్తారు. కానీ ఈ ఆధార్ కార్డు నకిలీదైతే, కోడ్ స్కాన్ చేసిన తర్వాత కూడా ఎటువంటి సమాచారం కనిపించదు.

ఈ విధంగా మీరు నకిలీ ఆధార్ కార్డును గుర్తించవచు